క్లుప్తంగా

ఫొటోగ్రాఫర్ శంకరరావుకు పురస్కారం



లక్ష్మీపురం: లాలుపురం ఫొటోగ్రాఫర్ డి.శంకర రావుకు ప్రతిష్ఠాత్మక ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ప్రతిభా పురస్కారం, గోల్డ్ మెడల్ దక్కింది. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం నిర్వహించిన వరల్డ్ టూరిజం డే సెల బ్రేషన్స్‌లో ఆయనకు అడిషనల్ సీఈఎల్‌సీ కం సెక్రటరీ, సీఈవో ఆఫ్ సెర్ప్ ఎండీ ఇంతియాజ్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్, రాయల్ ఫొటోగ్రఫిక్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ తమ్మా శ్రీని వాసరెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. వెంకటరమణ పాల్గొన్నారు.

'ఉద్యోగుల పక్షపాతి సీఎం వై.ఎస్.జగన్'

గుంటూరు మెడికల్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్ని నెరవేరుస్తూ ఉద్యోగుల పక్షపాతిగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్య క్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు పేర్కొన్నారు. కాం ట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులర్ చేస్తూ శాసనసభ ఆమోదించడంపై గురువారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమ స్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, వారి సంక్షే మమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ముఖ్యమం త్రికి ఉద్యోగులంతా అండగా ఉంటారని పేర్కొ న్నారు. ఏళ్ల తరబడి రెగ్యులరైజేషన్ కోసం ఎదు రుచూపులు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి వెలుగులు నింపారని తెలిపారు.

విఘ్నేశ్వరునికి నాట్యాంజలి



గుంటూరు ఎడ్యుకేషన్: సంగడిగుంట 5వ లైనులో సర్కిల్ ఆఫ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకాదశ గణపతి మహోత్స వాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనతో నృత్యకారిణులు వినాయకుడికి నాట్యాంజలి సమర్పించారు. బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన కార్యక్రమంలో శ్రీనగర్ 7వ లైనుకు చెందిన అను డ్యాన్స్ అకాడమీ నృత్య కారి ణుల బృందం భక్తి గీతాలకు అద్భుతమైన నృ త్యాలతో భక్తులను అలరించారు. నాట్య గురువు అను శేఖర్ పర్యవేక్షణలో శ్రీనివాస కల్యాణం, శివపార్వతుల కల్యాణం, కళింగ నాట్యం, వచ్చెను అలిమేలుమంగ, భరతవేద మున, హర హర శంభో అంటూ 20 మంది నృ త్యకారిణులు అద్భుతమైన ప్రదర్శనలిచ్చారు.

అన్నదానం పుణ్యకార్యం

నెహ్రూనగర్: అన్నదానం పుణ్యకారంతో సమా నమని నగర మేయర్ కావటి మనోహర్‌నా యుడు పేర్కొన్నారు. శ్రీనివాసరావుపేట, సం గడిగుంట రెడ్ల బజార్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహి స్తున్న గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినా యక చవితి వేడుకల్లో భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు.

అధికారుల అలసత్వం.. ఏజెన్సీల ఎగనామం

- నగరంలో విచ్చలవిడిగా అనధికార హోర్డింగ్స్, బోర్డులు
- నగరపాలక సంస్థకు కోట్లాది రూపాయల నష్టం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



నగరపాలక సంస్థ కార్యాలయం

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ పరిధిలో హోర్డిం గ్స్, బోర్డుల నిర్వాహకులు కోట్ల రూపాయలు దం డుకుంటున్నారు. బకాయిలు చెల్లించకుండా దర్జాగా కాలం వెళ్లదీస్తున్నారు.

బకాయిలు ఇలా...

2017 – 2022 ఆర్థిక సంవత్సరం వరకు హోర్డింగ్స్, బోర్డుల నిర్వాహకులు నుంచి వసూలు చేయాల్సిన బకాయిలు రూ. 1,53,42,553 కోట్లు ఉన్నాయి. 2022–23 ఆర్థిక సంవత్సరానికి రూ.6,72,09,480 కోట్లు డిమాండ్ కాగా రూ.2,98,09,677 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ. 3,73,99,803 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిల్లో కొన్ని మొండి బకాయిల్ని వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదా హరణకు ఒక ఏజెన్సీ నిర్వాహకుడు రూ.50లక్షలు బకాయి ఉంటే అతడు సదరు బోర్డులు, హోర్డిం గ్స్‌ను వేరే ఏజెన్సీకి అమ్మేసుకుంటాడు. దీంతో బకాయి ఉన్న ఏజెన్సీ నిర్వాహకులు అధికారుల్ని మేనేజ్ చేసుకుని ఎగనామం పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు గట్టిగా యాక్షన్ తీసుకుంటే మొండి బకాయిలు సైతం వసూలు చేయగలరు గానీ, ఆ దిశగా అడు గులు వేయడం లేదనే చెప్పుకోవచ్చు.

కౌన్సిల్ సమావేశాల్లోనూ రచ్చరచ్చ

హోర్డింగ్స్, బోర్డుల నిర్వహణ వల్ల కోట్ల రూపా యలు నగరపాలక సంస్థకు బకాయిలు ఉన్నాయని, వసూలు చేయడంలో పట్టణ ప్రణాళిక అధికా రులు విఫలం అయ్యారని పలువురు కార్పొరేటర్లు గత కౌన్సిల్ సమావేశాల్లో ఆరోపించారు. కొంత మంది అధికారులు ఏజెన్సీలతో కుమ్మక్కయి బకాయిలు వసూలు చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది ఇంత మంది ఏజెన్సీలకు కాకుండా నగరం మొత్తం మీద హోర్డింగ్స్ నిర్వహణకు ఒక టెండర్ ప్రక్రియ పెడితే నగరపాలక సంస్థకు ఆదా యంతో పాటు, అనధికార హోర్డింగ్స్ సమస్య తీరుతుందని పలువురు కార్పొరేటర్లు తమ అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

టాప్ ప్రయారిటీ ప్లేస్‌ల అమ్మకం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో టాప్ ప్రయారిటీ ప్లేస్‌లు అయిన నాజ్ సెంటర్, మార్కెట్ సెంటర్, బ్రాడీపేట, లక్ష్మీపురం, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో హోర్డింగ్, బోర్డులను టౌన్ ప్లానింగ్ అ ధికారులు అమ్మేసుకుంటూ అటు వైపు తమ సిబ్బం దిని కన్నెత్తి చూడొద్దు అంటూ హుకుం జారీ చేసిన సంఘటనలు లేకపోలేదు. దీని వల్ల కార్పొరేషన్ ఆ దాయం రాకపోగా టౌన్ ప్లానింగ్ అధికారుల జేబు లు నింపుకుంటున్నారని, సిండికేట్‌గా మారి యాడ్ ఏజెన్సీలు నిర్వహించుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికార లెక్కల ప్రకారం హోర్డింగ్స్, బోర్డులు నగరంలో అధికారికంగా 200 ఉన్నాయని చెబుతున్నప్పటికీ,అనధికారికంగా వందలబోర్డులు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై అధికా రులు కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

14 సంవత్సరాల తరువాత పెంచిన ఫీజులు

హోర్డింగ్స్, బోర్డులు నిర్వహణకు 2008 గెజిట్ ప్రకారం ఫీజులు వసూలు చేసేవారు. అయితే, 14 ఏళ్లగా పెంచకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకుల జేబులు నిండుకున్నాయనే చెప్పుకోవచ్చు. పాత గెజిట్‌కు ఫుల్‌స్టాప్ పెడుతూ గత ఏడాది ఆగస్టు 8న కొత్త గెజిట్ మేరకు ఫీజులు వసూలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఫీజుల పెం పుపై కొంత మంది ఏజెన్సీ నిర్వాహకులు హైకో ర్టును ఆశ్రయించడంతో బకాయిలు కోట్ల రూపా యల్లో పెండింగ్‌లో పడ్డాయి.

> **బకాయిలు వసూలు చేస్తాం**
>
> 2022 ఆగస్టులో నూతన గెజిట్ ప్రకారం ఫీజులు వసూలు చేయాలని ఆదేశాలు రావడంతో ఆ దిశగా ఫీజులు కట్టాలని ఏజె న్సీలకు నోటీసులిచ్చాం. దీనిపై కొంతమంది కోర్టును ఆశ్రయించారు. కోర్టులో ఈ విషయం పెండింగ్‌లో ఉండటం వల్ల ఏజెన్సీ నిర్వాహకులు బకాయిలు చెల్లించడం లేదు. ఏజెన్సీలతో ఇప్పటికే పలు దఫాలు సమావే శాలు ఏర్పాటు చేశాం. కోర్టు పరిధిలో ఉన్న వ్పటికీ బకాయిలు చెల్లించాలని చెప్పాం. కొంతమంది కడుతున్నారు. మిగిలిన బకాయిలు కూడా వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం.
>
> – పి.ప్రదీప్‌కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి, నగరపాలక సంస్థ

భక్తిశ్రద్ధలతో గణపయ్య నిమజ్జనం



ఊరేగింపులో ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పాత గుంటూరు: ఆర్. అగ్రహారంలో శ్రీ వాసవీ యూత్ ఆధ్వర్యంలో 25వ శ్రీ విజయ గణపతి నిమ జ్జన ఊరేగింపును భక్తుల కోలాహలాల మధ్య గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ పాల్గొన్నారు. కేరళ, ఆముదాల వలస, రాజమండ్రి కళాకారుల వాయిద్యాలు, కనక తప్పెట్లు, కోలాటం, బాణసం చా వెలుగులు, ప్రదర్శనతో ఊరేగింపు సందడిగా సాగింది. పూలకొట్ల సెంటర్, జిన్నా టవర్ సెం టర్, నాజ్ సెంటర్, బస్టాండ్ మీదుగా కుంచనపల్లి వద్ద కృష్ణవేణి పవిత్ర జలాలలో స్వామిని నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్ని వాసవీ యూత్ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగేశ్వరరావు, కార్యదర్శి పువ్వాడ నాగ వెంకట నారాయణ, కోశాధికారి కాజా శ్యాంసుందర్, సభ్యులు పర్యవేక్షించారు.

రాష్ట్ర ప్రజలకు భగవంతుని ఆశీస్సులు

శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



నిమజ్జనోత్సవంలో సిద్ధార్థరెడ్డి

పాత గుంటూరు: భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలకు ఉండాలని, ప్రజలకు మంచి చేస్తున్న సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పైనా ఉండాలని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆకాంక్షించారు. గుంటూరువారితోటలో అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటైన గణేశ్ ఉత్స వాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ నిమజ్జనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ ఢిల్లీలో ఎందుకున్నాడో ప్రజ లకు తెలుసన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని తెలిపారు. చంద్రబాబు చేసిన అన్ని స్కాముల్లో స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అతి చిన్నదని చెప్పారు. బీజేపీ అధ్యక్షురాలు పురం దేశ్వరి ముందు టీడీపీకి అనుకూలమో, వ్యతిరే కమో చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు, కార్యకర్తలు 80 శాతం మంది టీడీపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ చేసిన మంచి కార్యక్రమాలే ఆయన్ను గెలిపిస్తాయనే విశ్వాసం వ్యక్తం చేశారు.

జాషువా బాటలో సీఎం జగన్ పయనం

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



జాషువాకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు



నగరంపాలెంలో జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా, డెప్యూటీ మేయర్ బాలవజ్రబాబు

పట్నంబజారు: జనులంతా ఒకే కుటుంబం, జగమం తా ఒకే నిలయం అన్న మహాకవి గుర్రం జాషువా మాటలనే బాటలుగా పరుచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి వేడుకల్ని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అస మానతలపై జాషువా అక్షర మంత్రం పఠిస్తే.. సీఎం జగన్ అభివృద్ధి తంత్రం ప్రయోగించారన్నారు. కులం , మతం చూడకుండా, ప్రాంతాలు, పార్టీలను పట్టిం చుకోకుండా, రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధి సంక్షేమాన్ని అర్హులైన అందరికీ దరిజేరుస్తున్నారని తెలిపారు. సమ సమానత్వ సాధనకై రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం జగన్ నిజాయితీగా నడుం బిగిం చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరే టర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), కె. గుర వయ్య, నవ్యాంధ్ర ఎమ్మార్పీయస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేతలు గాదె మధుసూదనరెడ్డి, మామిడి రాము, మోదుగుల బసవపున్నారెడ్డి, సతీష్‌రెడ్డి, రమణారెడ్డి, సుబ్బరాజు, శంకర్, రేజేటి నవీన్, విప్పర్ల కోటే శ్వరరావు పాల్గొన్నారు.

తెలుగు కవుల్లో జాషువాకు ప్రత్యేక స్థానం : షేక్ నూరిఫాతిమా

పట్నంబజారు: తెలుగు కవుల్లో ప్రత్యేక స్థానం పొం దిన కవి గుర్రం జాషువా అని నగర డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా పేర్కొన్నారు. గుర్రం జాషువా జయంతి పురస్కరించుకుని గురువారం బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డెప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, నూరిఫాతిమా మాట్లాడుతూ తన కవి త్వంతో సామాజిక రుగ్మతలపై పోరాడిన విశ్వకవి జాషువా అని కొనియాడారు. సమకాలిన కవిత్వానికి భిన్నంగా సరికొత్త ఒరవడితో సంచలన కవిత్వం సృ ష్టించిన ఘనకీర్తి జాషువాకే దక్కుతోందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పూనూరి నాగేశ్వరరావు, రామనబోయిన అజయ్‌యాదవ్, ధూపాటి వంశీ, ఎ.రాజు, గనిక ఝాన్సీ, పి.మేరి పాల్గొన్నారు.

జాషువా కవిత్వం.. నిత్య చైతన్యపూరితం

నెహ్రూనగర్: జాషువా కవిత్వం.. నిత్య చైతన్యపూరి తమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు తెలిపారు. గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని గురువారం కాకాని రోడ్డులోని సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ సమకాలీన సమాజంలోఅన్యాయాల్ని జాషువా తన కవిత్వంలో ఎత్తి చూపారని తెలిపారు. తన కవితలతో సమాజాన్ని జాగృతం చేశారని కొనియాడారు. సమావేశంలో సం ఘ నాయకులు సుబ్బ య్య, కిశోర్, రవికుమార్, ప్రసాద్, అబ్రహం, మస్తాన్, సుభాని, రమణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



అవగాహన సంస్థ కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

భీమ్ భారత్ ఆధ్వర్యంలో..

జాషువా జయంతిని పురస్కరించుకుని అరండల్ పేటలోని సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించా రు. ఈ సందర్భంగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ తన కలంతో తెలుగుదనానికే వన్నె తెచ్చిన గుర్రం జాషువా ఎన్నో విప్లవాత్మక రచనలు చేశారని కొనియాడారు. ఆయన రచనల్ని నేటి యువత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్యక్రమంలో జల్లి మోహన్, విల్సన్‌రాజ్ పాల్గొన్నారు.

శ్రామికుల జీవితాలకు అద్దం పట్టిన జాషువా రచనలు

గుంటూరు ఎడ్యుకేషన్: సమాజంలో అట్టడుగున మగ్గుతున్న పీడిత, శ్రామిక వర్గాల్లో జాషువా రచనలు చైతన్యం నింపాయని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) నాయకుడు పి. సాంబయ్య కొనియాడారు. బ్రాడీపేటలోని సంఘ జిల్లా కార్యా లయంలో గురువారం నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకుడు ఎస్. భాస్కరరావు, బి. బసవ లిం గయ్య, పి. శశికిరణ్, కె. సాయిబాబు పాల్గొన్నారు.

రజక జన సేవా సంఘం ఆధ్వర్యంలో..

గుర్రం జాషువా రచనల్ని బహుజనులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు పిలు పునిచ్చారు. జాషువా జయంతిని పురస్కరించకుని బాలాజీనగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తరతరాలుగా కులమ తాలు, వర్గ, వర్ణ వైషమ్యాల మధ్య నలిగిపోతున్న నిమ్న జాతుల దుర్భర జీవితాల గురించి తన రచనల ద్వారా జాషువా వెలుగులోకి తెచ్చారని తెలిపారు.

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఘన నివాళి

లక్ష్మీపురం: కుల, ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం కోరుతూ జాషువా జీవితాంతం రచనలు చేశారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరా మిరెడ్డి, గాయకుడు బి.అశోక్ తెలిపారు. అరండల్‌పే టలోని అవగాహన సంస్థ కార్యాలయంలో గురు వారం గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదక రికం నుంచి వచ్చిన జాషువా పట్టుదలతో, కార్యదీ క్షతో పద్మభూషణ్ దాకా ఎదిగారని తెలిపారు. కార్యక్ర మంలో రచయిత్రి ఎ.వి.కె.సుజాత, సాహితీవేత్త పి.ఎస్. మూర్తి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

- బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో సర్దార్ భగత్‌సింగ్ త్యాగం అసమానమని ఏపీ లీగల్ ఫోరం కన్వీనర్ ఎ.హరి, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో భగత్‌సింగ్ జయం తిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 23 ఏళ్ల చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణార్పణ గావించిన అమరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి. సింగరయ్య, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్- నబీ



దర్గాలో సందేశం ఇస్తున్న మత పెద్దలు

పాత గుంటూరు/పట్నంబజారు : విశ్వగురువు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్- ఉన్-నబీ వేడుకల్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. నల్లచెరువు ఎత్తురోడ్డులోని హజ్రత్ సయ్యద్‌షా మొహియుద్దీన్ బాద్‌షా ఖాదిరి అవులియా రహ్మా దర్గా పీఠాధిపతులు సయ్యద్‌షా సులేమాన్ ఖాదిరి ఆధ్వ ర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. నగరంలోని ప్రధాన వీధుల్లో సాగిన ఊరేగింపులో ముస్లింలు అధి కసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం మహమ్మద్ ప్రవక్త జన్మదినం ప్రవచనం చేశారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు ఎస్.ఎం. జియావుద్దీన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

- మిలాద్-ఉన్-నబీ సందర్భంగా హజరత్ సయ్యద్ షా మొహిద్దీన్ బాద్‌షా అవులియా దర్గాలో ఇర్ఫాన్‌బా బా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డెప్యూటీ మేయర్ షేక్ సజిల పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సలహాదారు ఎస్.ఎం.జి యావుద్దీన్, వైఎస్సార్‌సీపీ నేత షేక్ షౌక్, కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ పాల్గొన్నారు.

రేబిస్‌పై అప్రమత్తత అవసరం

గుంటూరు మెడికల్: కుక్కకాటు ద్వారా సంభవించే ప్రాణాంతక రేబిస్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ సూచించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా గురు వారం జీజీహెచ్‌లో సిబ్బందికి వ్యాక్సినేషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కు మార్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి లక్షణాల గురించి ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని సూచిం చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు మాట్లాడుతూ కుక్క కరి చిన వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి వ్యాక్సిన్ తీసు కోవాలని తెలిపారు.

క్రైమ్ కార్నర్

చిట్టీ డబ్బులు అడిగినందుకు దాడి

పట్నంబజారు: చిట్టీ డబ్బులు అడిగినందుకు వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదైంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతీలా ల్‌నగర్‌కు చెందిన ఆంజనేయులు, సాంబయ్య వద్ద రూ.లక్ష చిట్టీ వేశాడు. అది పూర్తయినప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడంతో అడిగేందుకు వెళ్లాడు. దీంతో సాంబయ్య, అతని కుటుంబ సభ్యులు ఆంజనేయులుపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి: ఇద్దరిపై కేసు నమోదు

పట్నంబజారు: వ్యక్తిపై దాడిచేసి నగదు లాక్కున ఘటనలో ఇద్దరిపై కేసు నమోదైంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్వర్ణభారతీనగ ర్‌కు చెందిన చంటి వినాయక నిమజ్జనం నిమిత్తం పూల కోసం బుధవారం రాత్రి మార్కెట్‌కు వచ్చాడు. పూలు లేకపోవడంతో బస్టాండ్ వద్ద టీ తాగేందుకు వచ్చి నిలబడి ఉన్నాడు. ఈ క్రమంలో రౌడీషీటర్ ఆబేలు, అనిల్ అక్కడకు వచ్చి చంటితో పాటు, మరో యువకుడిపై దాడిచేసి గాయపరిచి వారి వద్ద ఉన్న రూ. 1100తో పాటు సెల్‌ఫోన్ తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుల్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

గణేష్ ఊరేగింపులో ఘర్షణ

గుంటూరు ఈస్ట్: గణేష్ ఊరేగింపు సమయంలో ఏర్పడిన వివాదంలో ఒక వర్గం కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొరిటెపాడు హనుమయ్యనగర్‌లో బుధవారం రాత్రి గణేష్ విగ్రహం ఊరేగింపు వెళుతోం ది. డీజే సౌండ్స్ ఎక్కువగా ఉండటంతో సమీపం ఓ ఇంట్లోని ఫిరోజ్‌ఖాజీ, మదనార్ ఖాజీ, హనీఫ్ ఖాజీ ఊరేగింపుగా వెళుతున్న వారితో గొడవ పడ్డారు. ఊరేగింపులోని బాబ్ జాన్, అనిల్, సాగర్, మురళి, మరో ఇద్దరు ఇంట్లోని ముగ్గురిని కొట్టి సామాన్లు ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మృతి

గుంటూరు ఈస్ట్: అపార్టుమెంట్ ఫ్లాట్‌లో ఒంటరిగా నివసిస్తున్న మహిళ మృ తిపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. జార్జిపేట ప్రగతి అపార్టుమెంట్‌లో ఝాన్సీలక్ష్మి (47) ఒంట రిగా నివసిస్తుంది. స్థానికులకు ఆమె కెమిస్ట్రీ లెక్చరర్‌గా పని చేస్తుందనే సమాచారం తప్పా మిగతా వివరాలు తెలియవు. కొద్దిరోజులుగా ఆమె ఫ్లాట్ తలుపులు తీయడం లేదు. లోపల నుంచి దుర్వాసన కూడా వస్తుండటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం ఫ్లాట్ తలుపులు తీసి చూశారు. ఝాన్సీలక్ష్మి మృతి చెంది ఉంది. ఆమె మృతికి కారణాలు తెలి యరాలేదు. పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్యాన్సర్ చికిత్సకు రూ. 6 లక్షలు ఆర్థిక సాయం



గుంటూరు మెడికల్: క్యాన్సర్‌తో బాధప డుతున్న వ్యక్తికి గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు గురువారం రూ. 6 లక్షలు ఆర్థిక సాయం అందజే శారు. నగరంలోని ప్రగతీనగర్‌లో నివ సిస్తున్న రహంతుల్లా అద్దె ఇంట్లో ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తు న్నాడు. అతడికి ఐదు నెలల కిందట క్యాన్సర్ సోకింది. చికిత్సకు ఆర్థిక సాయం అం దించాలంటూ రహంతుల్లా కుమార్తె కోవిడ్ ఫైటర్స్ సభ్యుల్ని సంప్రదించింది. దీం తో వారు దాతల సహాయంతో విరాళాలు సేకరించి రూ. 6 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. దాతలకు రహంతుల్లా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రూ. 50వేలు అందించిన మైనార్టీ సెల్ చైర్మన్

క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆటోడ్రైవర్ రహంతుల్లాకు వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాదర్‌బాషా రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేశారు. విరాళాలు సేకరించేందుకు ఆయన్ను కలవడంతో స్పందించి మొట్టమొదటిగా రూ. 50వేలు అందించారని కోవిడ్ ఫైటర్స్ సభ్యులు చెప్పారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరాలు

గుంటూరు మెడికల్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా లలితా హాస్పిటల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లలితా గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పమిడిముక్కల విజయ తెలిపారు. గురు వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 500 మంది వినియోగించు కున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజలందరికీ గుండె జబ్బుల గురించి అవగాహన కల్పించడానికి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29ని వరల్డ్ హార్ట్‌డే గా ప్రకటించిందని మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ పి.వి.రాఘవ శర్మ తెలిపారు.

మోహనార్జున హాస్పిటల్‌లో...

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.జి.మోహనార్జున్ తెలిపారు. స్థానిక కొత్తపేటలోని మోహనార్జున హాస్పిటల్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలం తా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మాల ఐక్యసేవ సమితి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడిగా రత్నరాజు

నెహ్రూనగర్: మాల ఐక్యసేవ సమితి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడిగా డేని యల్ రత్నరాజు నియమితులయ్యారు. అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో గురువారం సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు బండ్లమూడి స్టాలిన్‌బాబు రత్న రాజుకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాల ఐక్య సేవా సమితి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేళం సునీల్ ప్రకాష్, మాల ఐక్య సేవా సమితి రాష్ట్ర సలహాదారు కొండపల్లి విల్సన్ పాల్గొన్నారు.

దేశానికి స్వామినాథన్ సేవలు అసామాన్యం

గుంటూరు ఎడ్యుకేషన్: హరిత విప్లవ పితామహుడిగా ఎం.ఎస్. స్వామినాథన్ దేశానికి అసామాన్య సేవలు అందించారని హిందూ కళాశాల ఆర్థిక శాస్త్ర విభా గాధిపతి డాక్టర్ పి. వేణుగోపాల్ పేర్కొన్నారు. కళాశాలలో గురువారం స్వామినా థన్‌కి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ స్వామినాథన్ కృషి వల్లే దేశంలో అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల వినియోగం పెరిగి, ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని చెప్పారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకు రాలు షేక్ హసీనా మాట్లాడుతూ భారతదేశం ఆహార పదార్థాల స్వయం సమృ ద్ధిని సాధించడంలో స్వామినాథన్ సేవలు, కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.